దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

దీక్షా దివస్‌కు హాజరైన మఠంపల్లి మండల నాయకులు

కోదాడ నుంచి తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు: దీక్షా దివస్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్ నుంచి దీక్షా దివస్‌కు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి, నవంబర్ 29: అలుపెరగని పోరాట యోధుడు మాజీ సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన దీక్షా దివస్‌లో వారు పాల్గొని మాట్లాడారు. కోట్లాది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టి నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పాలకవీడు: సూర్యాపేటలో జరిగిన దీక్షా దివస్‌కు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పసుపులేటి సైదులు, తాటికొండ వెంకటరెడ్డి, మమత, సతీశ్, మైబెల్లి, లచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్, సిద్దు తదితరులు హాజరయ్యారు.

నేరేడుచర్ల: సూర్యాపేట జిల్లా కేంద్రంలో చేపట్టిన దీక్షా దివస్‌కు హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

హుజూర్‌నగర్: మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, నాయకులు అమర్, కేఎల్ఎన్ రెడ్డి, ములకలపల్లి రాంబాబు, సుందర్‌రావు, చంద్రమౌళి, రాము తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు.

నాగారం: నాగారం మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న, మండల అధికార ప్రతినిధి చంద్రమౌళి, యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్, సోమయ్య, మండల యూత్ నాయకులు కన్నెబోయిన మహేశ్, యాదగిరి తదితరులు దీక్షా దివస్‌కు హాజరయ్యారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

తుంగతుర్తి: దీక్షా దివస్‌ను పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలుగౌడ్, లకావత్ దశరథ, గుండగాని దుర్గయ్య, శ్రీహరి, గోపగాని శ్రీను, బొంకూరి మల్లేశ్, సుధాకర్, ఉప్పల నాగమల్లు, అంబేద్కర్, గోపగాని వెంకన్న, మహేందర్, పులుసు ఇందిరాఉప్పలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో దీక్షా దివస్‌లో పాల్గొన్న నేరేడుచర్ల బీఆర్ఎస్ నాయకులు

దీక్షా దివస్‌లో పాల్గొన్న నాగారం మండల నాయకులు

తుంగతుర్తిలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

'పది'లో మెరుగైన ఫలితాలు సాధించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్‌నగర్, నవంబర్ 29: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. శుక్రవారం హుజూర్‌నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు భౌతిక శాస్త్రంపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనానికి ఉపయోగించే బియ్యం, వంట సామగ్రిని తనిఖీ చేశారు. పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చి వేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఎం జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

చింతలపాలెం, నవంబర్ 29: పోలీసులు తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం చింతలపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పెట్రోలింగ్ పెంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పులిచింతల ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు భద్రతపై సమీక్షించారు. ఆయన వెంట డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ రజిత రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, ఎస్సై అంతిరెడ్డి, డీసీఆర్‌బీ ఎస్సై యాకూబ్, అంజన్‌రెడ్డి, సీసీ సందీప్, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతి రద్దు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 29 : మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎన్ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను నిలిపేసి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ఎన్ఎంకే ఫ్యాక్టరీ పూర్తయితే చుట్టూ పది కిలోమీటర్ల వరకు నివాసం ఉంటున్న ప్రజలు చర్మ, శ్వాసకోస వ్యాధులతో పాటు క్యాన్సర్, లివర్, గుండెజబ్బులు, బ్రెయిన్ ట్యూమర్ వంటి కోలుకోలేని రోగాలకు గురవుతారని ఆరోపించారు. అలాగే నీరు, గాలి, భూమి కలుషితమై పంటలు పండక ఆ ప్రాంతం మొత్తం ఎడారిగా మారుతుందన్నారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా దొడ్డిదారులో అనుమతులు పొంది ఎన్ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని, కలెక్టర్ స్పందించి వెంటనే పనులు ఆపి అనుమతులు రద్దు చేయాలని కోరారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, మారసాని చంద్రకళ, పిడమర్తి లింగయ్య, అంబటి భిక్షం, వీరబాబు, హరిబాబు, దిలీప్, సూరం రేణుక, సంతోషిమాత, జయమ్మ, లక్ష్మి, పావని, మరియమ్మ, రేష్మ, సత్తమ్మ తదితరులుపాల్గొన్నారు.

సద్దుమణిగిన ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు వివాదం

చిలుకూరు, నవంబర్ 29: మండలంలోని రామాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటు వివాదం ఎట్టకేలకు ముగిసింది. మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు మాజీ సీఎం వైఎస్సార్ విగ్రహానికి ఎదురుగా ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు వ్యక్తులు ఆ విగ్రహాన్ని తొలగించాలని బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో గురువారం పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు గ్రామానికి వెళ్లి ఇరువర్గాలను సమన్వయం చేశారు. దీంతో శుక్రవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో పోలీసులు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు కలిసి ఆంజనేయస్వామి విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, చిలుకూరు ఎస్సై రాంబాబు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుష్టు వ్యాధిపై నిర్లక్ష్యం వహించరాదు

- మండల వైద్యాధికారి స్రవంతి

పెన్‌పహాడ్, నవంబర్ 29: కుష్టు వ్యాధి విషయంలో నిర్లక్ష్యం వహించరాదని మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు నిర్మూలనపై ఆశ కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి లక్షణాలు, కేసుల గుర్తింపు విధానం గురించి వివరించారు. అనంతరం డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.. డిసెంబర్ 2 నుంచి 15వ తేదీ వరకు రోజుకు 20 ఇళ్ల చొప్పున సర్వే చేపట్టాలని సూచించారు. కేసులను త్వరగా గుర్తించాలని, ఆలస్యం జరిగితే కుష్టు వ్యాధిగ్రస్తులు గ్రేడ్ 2 దివ్యాంగులుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓలు భూతం రాజు, శ్రీనివాసులు, టి.చంద్రశేఖర్‌రాజు, సూపర్‌వైజర్ జానకమ్మ, ఫార్మసిస్టు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం: కుష్టు వ్యాధిపై స్థానిక వైద్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్, సీహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, హెచ్ఈ విమలమ్మ, పీహెచ్ఎన్ అరుణకుమారి, సూపర్‌వైజర్ వినోద, పల్లెదవాఖాన డాక్టర్లు శ్రవణ్‌కుమార్, నజియ, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : కుష్టు వ్యాధి నిర్మూలనపై స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ చరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లు

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండా వెంకటేశ్వర్లు

సూర్యాపేట టౌన్, నవంబర్ 29: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో అన్ని మండలాల్లో గణిత ప్రతిభ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడంపై తెలంగాణ గణిత ఫోరం సూర్యాపేట జిల్లా శాఖను రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండా వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఎస్.వి.వి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సురేశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సురేశ్, జిల్లా అధ్యక్షుడు ఎం.అశోక్, ప్రధాన కార్యదర్శి దామల్ల కోటేశ్వర్‌రావు, ట్రెజరర్ మంచాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో హామీల అమలుకు పోరాడుతాం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

బహిరంగ సభలో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

సూర్యాపేట టౌన్, నవంబర్ 29: ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లగచర్లలో ఫార్మా కంపెనీల కోసం చేపట్టాలనుకున్న భూసేకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఎం జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా శుక్రవారం సూర్యాపేటలోని గాంధీపార్కులో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయానికి ఉన్న గేట్లను తొలగించి రాష్ట్ర ప్రజలకు 7వ గ్యారెంటీగా స్వేచ్ఛను అందిస్తానని చెప్పారని, నేడు నిరంకుశ విధానాలను అనుసరిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను అక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా నేటికీ వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. హామీల అమలుకు బలమైన ప్రజా పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో మెజార్టీ ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే అంబానీ, అదానీల ఆస్తులు మాత్రం వేల కోట్లకు పెరుగుతున్నాయన్నారు. కాగా, అంతకుముందు జిల్లా కేంద్రంలోని కుడకుడ భాగ్యలక్ష్మి రైస్‌మిల్ నుంచి ప్రధాన వీధుల గుండా గాంధీ పార్కు వరకు సీపీఎం శ్రేణులు ప్రజా ప్రదర్శన నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, కోట రమేశ్, పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

గంధం ఊరేగింపులో పాల్గొన్న డీఎస్పీ రవి, వక్ఫ్ బోర్డు అధికారులు, నాయకులు

అర్వపల్లి, నవంబరు 29: అర్వపల్లి సమీపంలోని హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. సాయంత్రం అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో ముస్లిం పెద్దలు తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీఎస్పీ రవి, వక్ఫ్ బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్ మహ్మద్, సీఐ రఘువీర్‌రెడ్డి, ముస్లిం పెద్దలు గంధం ఊరేగింపు నిర్వహించి దర్గాలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉత్సవాల నేపథ్యంలో ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ధరూరి యోగానందాచార్యులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, దర్గా నిర్వాహకుడు మహమ్మద్, అబ్దుల్, హుస్సేన్, ముజావర్, సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తా

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, నవంబర్ 29: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ టీఎస్ కీలకపాత్ర పోషిస్తోందని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం గ్రామంలో ఉపాధ్యాయులు గడ్డం వెంకటేశ్వర్లు, ఐతగోని సైదులును ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే సీపీఎస్ రద్దు, ఉద్యోగులకు హెల్త్‌కార్డులు, కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతన స్కేలు అమలు, ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సాధిస్తామన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, తీగల నరేష్, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కందుకూరి శివశంకర్, కుంట్ల అమరేందర్, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండేటి రవీందర్‌రెడ్డి, దుండగుల ఎల్లయ్య, గుజ్జ భాస్కర్, ప్రతాప్ కుమార్, అల్లాడి సత్యనారాయణ, వల్లెం శంకర్‌ప్రసాద్, వినోద్ పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు పెన్షనర్లు తరలిరావాలి

- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతారామయ్య

సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

కోదాడ టౌన్, నవంబర్ 29: కోదాడలోని పబ్లిక్ ఆడిటోరియంలో డిసెంబర్ 3వ తేదీన జరిగే విజయోత్సవ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షనర్లు అందరూ హాజరై జయప్రదం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావేళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కోర్టు ద్వారా ప్రభుత్వం పై పోరాడి విశ్రాంత ఉద్యోగుల కమ్యుటేషన్ కాలపరిమితిని 15 ఏళ్ల నుంచి 11 సంవత్సరాల 3 నెలలకు తగ్గించుకున్నట్లు తెలిపారు. ఈ విధానంతో ఎంతో మంది పెన్షనర్లకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి రఘు, వరప్రసాద్, జిల్లా కార్యదర్శి కె. విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

మేళ్లచెర్వు, నవంబర్ 29: ఢిల్లీలో డిసెంబర్ 6,7,8వ తేదీల్లో నిర్వహించనున్న భారత జాతీయ మహిళా సమాఖ్య 22వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం మహిళా సమాఖ్య నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

మేళ్లచెర్వు, నవంబర్ 29: తెలంగాణ ఓపెన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువును డిసెంబర్ 11వ తేదీ వరకు పొడిగించినట్లు మేళ్లచెర్వు ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటరెడ్డి, ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9989787189 సెల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఐఏఎల్ కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్, నవంబర్ 29: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) హుజూర్‌నగర్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రామిరెడ్డి, అధ్యక్షుడిగా మామిడి వెంకయ్య, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, సహాయ కార్యదర్శిగా సైదా హుస్సేన్, కోశాధికారిగా ధూళిపాల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.

అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్న రమేశ్ బాబు

రమేశ్‌బాబు

సూర్యాపేట అర్బన్, నవంబర్ 29: అసోం రాష్ట్రంలోని గౌహతిలో ఈ నేటి నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు జరగనున్న అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్‌కు విద్యాశాఖ నుంచి సూర్యాపేట జిల్లా ప్రతినిధిగా రమేశ్‌బాబు హాజరుకానున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా సైన్స్ అధికారిగా ఆయన చేసిన సేవలను గుర్తించి సైన్స్ ఫెస్టివల్‌కు ప్రత్యేక ఆహ్వానితుడిగా పిలిచారు.

ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నవీన్‌కుమార్

గరిడేపల్లి, నవంబర్ 29: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు మానవతారాయ్‌కు నైతికత లేదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రవీణ్‌కుమార్ గొప్ప ఆలోచన కలిగిన నాయకుడని, గతంలో గురుకుల పాఠశాలలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. ప్రవీణ్‌కుమార్‌ను విమర్శించేటప్పుడు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు పల్లెపంగు నాగరాజు, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలి

- కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పిలుపు

అలింగాపురంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

పాలకవీడు, నవంబర్ 29: త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. రూ.30 కోట్లతో తలపెట్టిన అలింగాపురం–గరిడేపల్లి రహదారి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతర ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్అండ్‌బీ ఈఈ సీతారామయ్య, డీఈ రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: మండల కేంద్రంలో నేరేడుచర్లలో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ నిధులతో పాటు అమృత్ పథకం ద్వారా చేపడుతున్న రూ. 60 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, వైస్ చైర్‌పర్సన్ సరిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ సురేశ్ రెడ్డి, తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, కమిషనర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పరిశీలించారు. పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాలలో అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనారవి, ప్రిన్సిపాల్ రామారావు, వైస్ ప్రిన్సిపాల్ సునంద పాల్గొన్నారు.

విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- డీఈఓ అశోక్

పెన్‌పహాడ్, నవంబర్ 29: పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ అన్నారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ యూపీఎస్, అన్నారం జడ్పీహెచ్ఎస్, అనాజిపురం ఆదర్శ పాఠశాల, పెన్‌పహాడ్ కేజీబీవీల